WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

17-2-2025

## ప్రజాసేవకు అంకితమైన కాంగ్రెస్ పాలన



**ఖమ్మం - మహా:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ముదిగొండ మండలం లో విస్తృతంగా పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

02



## భద్రాద్రిలో శ్రీ అష్ట లక్ష్మి యాగం

### కరపత్రాలు ఆవిష్కరించిన ఎంఎల్ఏ

**మహా భద్రాచలం :** భద్రాచలం పుణ్యక్షేత్రంలో 23 వ శ్రీ అష్ట లక్ష్మి యాగం నిర్వహించనున్నట్లు శ్రీ అష్ట లక్ష్మి పీఠం వ్యవస్థాపకులు పీతాంబరం రఘునాధాచర్య తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్ల సత్రంలో భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు యాగానికి సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు. కూనవారం రోడ్ లో పాత గుండాల జాతీయ రహదారి పక్కన మార్చి 12 నుండి 30 వ తేదీ వరకూ ఈ యాగం జరుగుతుందని, లోక కళ్యాణం కోసం చేసే ఈ యాగంలో అందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

## పామాయిల్ పరిశ్రమతో రైతులకు ఉపాధి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**2025 చివరి నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ పూర్తి**

**రహదారి నిర్మాణంలో సహకరించాలని విజ్ఞప్తి**

ఖమ్మం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో కలిసి గండుగులపల్లి గ్రామంలో సమావేశమైన ఆయన, కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను సమీక్షించారు. 2025 చివరి నాటికి ఈ ఫ్యాక్టరీ పూర్తిగా నిర్మాణం ముగియాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దీని ద్వారా జిల్లాలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు విపరీతమైన ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు.





02

# పామాయిల్ పరిశ్రమతో రైతులకు ఉపాధి

## ప్రభుత్వ తక్షణ జోక్యం - మంత్రి హామీ

కాలనీవాసుల సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అత్యంత చక్కగా విన్నారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే, సింగరేణి ఎండీ, సంబంధిత అధికారులతో కలిసి అంబేడ్కర్ కాలనీలో పరిశీలనకు వస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులతో సమావేశమై సమస్య పరిష్కారానికి అనువైన మార్గం కనుగొంటామని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే, స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా చూస్తానని స్పష్టం చేశారు.



**ఖమ్మం %-% మహా:** ఖమ్మం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో కలిసి గండుగులపల్లి గ్రామంలో సమావేశమైన ఆయన, కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను సమీక్షించారు. 2025 చివరి నాటికి ఈ ఫ్యాక్టరీ పూర్తిగా నిర్మాణం ముగియాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దీని ద్వారా జిల్లాలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు విపరీతమైన ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు.

### పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రైతుల సహకారం అవసరం

కల్లూరు గూడెం ప్రాంతంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పశ్చిమ ఖమ్మం రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పామాయిల్ ఉత్పత్తికి ఈ ఫ్యాక్టరీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే, రైతులకు అధిక లాభాల భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. అయితే, ఫ్యాక్టరీకి అవసరమైన రహదారులు, మౌలిక వసతుల కల్పన కోసం రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పామాయిల్ సాగు చేసుకునే రైతులకు ఈ ఫ్యాక్టరీ వల్ల మంచి ధరలు లభించే అవకాశం ఉన్నందున, దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేయడం అత్యవసరమని తెలిపారు.

### పులిగుండాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పలు ప్రదేశాలు పర్యాటక ప్రాధాన్యతను సంతరించుకున్నా, పులిగుండాల ప్రాజెక్టు గుట్టలు, నీటి నిల్వలు, ప్రకృతి సౌందర్యం దృష్ట్యా మరింత ప్రాచుర్యం పొందే అవకాశం ఉందని అన్నారు. ప్రాజెక్టును విస్తరిస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధి పనులకు త్వరలోనే ప్రభుత్వ సహాయంతో నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.

### సింగరేణి కారణంగా అంబేడ్కర్ కాలనీవాసులకు అన్యాయం - మంత్రికి వినతిపత్రం

సత్తుపల్లి మండలంలోని కిష్టారం అంబేడ్కర్ కాలనీవాసులు సింగరేణి బొగ్గు గనుల వల్ల తమ కాలనీలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. బొగ్గు గనుల కారణంగా కాలనీవాసులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని, పొదుపు చేసిన సంపద కూడా ఆరోగ్య సమస్యలకు ఖర్చు అవుతోందని వాపోయారు. సింగరేణి కారణంగా కాలనీలో కాలుష్యం పెరిగి, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు నివేదించారు.

### ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి - నాయకుల హాజరు

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను మంత్రికి వినిపించారు. మంత్రి స్వయంగా వినతులు స్వీకరించి, ప్రతి సమస్యపై అధికారులతో చర్చించి పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చారు. రైతులకు, పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కొయ్యల అచ్యుత రావు, కాసాని నాగప్రసాద్, ఎర్ర వసంతరావు, తుమ్మల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# లింగమంతుల స్వామి బోనాల మహోత్సవం



భక్తి పారవశ్యంలో యాదవ సోదరులు

గంగమ్మ లింగమంతుల స్వామికి మొక్కులు

యాదవ నాయకుల అధ్వర్యంలో వేడుకలు

సీతబంధం వాగు వద్ద ఆలయ ప్రాంగణంలో సందడి

యాదవ సంప్రదాయాలకు నిదర్శనంగా భక్తి శోభ

**కామేపల్లి - మహా:** సాంప్రదాయ భక్తి పరవశ్యంలో పండితాపురం, బూడిదంపాడు , రాయిగూడెం గ్రామాల యాదవులు లింగమంతుల స్వామి బోనాల పండుగను అద్భుతంగా నిర్వహించారు. ప్రతి ఇంట్లో ప్రత్యేకంగా బోనాలను సిద్ధం చేసుకుని, సాంప్రదాయ నృత్యాలతో, ఆటపాటలతో ఊరేగింపుగా గ్రామ శివారులోని సీతబంధం వాగు వద్ద ఉన్న లింగమంతుల స్వామి ఆలయానికి వెళ్లి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. ఏటా ఈ వేడుకను భక్తి పారవశ్యంలో నిర్వహించేందుకు యాదవ సోదరులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయడం విశేషం.

ఈ మహోత్సవంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. జ్వరంతో ఉన్నప్పటికీ మేకల మల్లిబాబు యాదవ్ స్వయంగా వచ్చి భక్తులను ఉత్సాహపరచడం విశేషంగా నిలిచింది.

## సాంప్రదాయ భక్తి శోభ - తరతరాలుగా కొనసాగుతున్న పూజా విధానం

ప్రతి సంవత్సరం దురాజ్‌పల్లి లో జరిగే పెద్దగట్టు లింగమంతుల జాతర ప్రారంభమయ్యే రోజు గంగమ్మ, లింగమంతుల స్వాములకు మొక్కులు చెల్లించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని మేకల మల్లిబాబు యాదవ్ వివరించారు. "గ్రామాల్లో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రతి కుటుంబం తమ భక్తిని వ్యక్తపరచడానికి బోనాలను సిద్ధం చేసుకుని, ఊరేగింపుగా ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించడం పూర్వీకుల నుండి వస్తున్న పవిత్ర ఆచారం. పల్లెలు పచ్చగా కళకళలాడాలని, జలసమృద్ధి మెండుగా ఉండాలని, అందరూ సుఖశాంతులతో జీవించాలని భక్తులు మనసారా మొక్కుకున్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి సందడి నెలకొంది. పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులంతా కుటుంబ సమేతంగా ఈ ఉత్సవానికి తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్కరించారు.

## వైభవంగా ఉత్సవాలు - జాతరను తలపించిన వేడుకలు

ఈ ఏడాది వేడుకలు మరింత వైభవంగా, భక్తి శోభితంగా సాగాయి. వందలాది మంది యాదవ సోదరులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఆరాధన చేశారు. ప్రత్యేకంగా సాంప్రదాయ నృత్యాలు, పాటలు, కోలాటాలతో ఊరంతా భక్తి శోభ నెలకొంది. ఊరేగింపు సమయంలో భక్తులు "జై లింగమంతుల స్వామి", "జై గంగమ్మ తల్లి" అంటూ నినాదాలతో భక్తి ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు.

## భక్తుల భవ్యతకు ప్రతీక

ఈ ఉత్సవాన్ని గ్రామ భవ్యతకు ప్రతీకగా, యాదవుల సమైక్యతకు నిదర్శనంగా ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. భక్తుల కోరిక మేరకు గంగమ్మ, లింగమంతుల స్వామికి ఉమ్మడిగా గొర్రెపోతులను బలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. గ్రామ మహిళలు ప్రత్యేక వంటకాలను సిద్ధం చేసి, భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు ఊరంతా ఉత్సవ శోభలో తేలియాడింది.

## గ్రామస్తులకు అభినందనలు

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామస్థులను చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ అభినందించారు. "ఇంత పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పండుగ గ్రామ సమైక్యతకు నిదర్శనం. భక్తులు ప్రదర్శించిన ఆత్మీయత, సేవా భావం ప్రశంసనీయం" అని వారు పేర్కొన్నారు. గ్రామ భవిష్యత్తులో కూడా ఇలాంటి మహోత్సవాలను నిరంతరం నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## ప్రముఖులు, భక్తులు భారీగా హాజరు

ఈ ఉత్సవంలో మేకల మల్లికార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య, తుప్పాతి రవికుమార్, బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్య నాగేంద్రబాబు, బండిపాడు మేకల మల్లికార్జునరావు, కానబోయిన వెంకటనారాయణ, అల్లిక బక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరిపిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు, చింతల చిన్న వెంకటేశ్వర్లు, చింతల వెంకమ్మ, ఎర్రగడ్డ చంద్రయ్య, ఎర్రగడ్డ గురవయ్య, కంపసాటి ఉపేందర్, అల్లిక ఉపేందర్, సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం, చిన్నబోయిన వీరబాబు, సత్తి సైదులు, బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన నాగేశ్వరరావు, మేకల కృష్ణ, కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం తదితరులు పాల్గొన్నారు.







మహా పత్రిక
ANN తెలుగు



- కోట్ల రూపాయల పనులు నిలిచిపోయిన మధిర – ప్రజల్లో ఆగ్రహావేశాలు
- అసంపూర్తిగా మిగిలిన ప్రభుత్వ భవనాలు – శిథిలావస్థలో అభివృద్ధి ప్రతిమలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకుంటారా?

# ఆగిపోయిన కలలు... నిలిచిపోయిన పనులు!

## ప్రభుత్వాలు మారినా పరిస్థితి మార్చని విస్మృత అభివృద్ధి

**అభివృద్ధి అంటే కేవలం శంకుస్థాపనలు, శిలాఫలకాలేనా? హామీలన్నీ నిలిచిపోయిన పనులా? ప్రజల ఆశలు భగ్నమయ్యేలా మధిరలో పరిస్థితి మారింది. ప్రభుత్వాలు మారినా అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడం ఇప్పుడు మండల ప్రజలకు పెద్ద చిక్కుగా మారింది. కోట్ల రూపాయలతో మంజూరైన పనులు నత్తనడకన సాగుతుండగా, కొన్ని పూర్తికాక ముందే వదిలేసిన దుస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా మధిర పట్టణం, పరిసర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపన దశలోనే మిగిలిపోయాయి. ప్రభుత్వ పాలకులు మారినా, అధికారుల నిర్లక్ష్యం మాత్రం మారటం లేదు. ఫలితంగా ప్రజల సదుపాయాల కలలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

మధిర రూరల్, మహా

### వైరా నదిపై వంతెన - ఎనిమిదేళ్లుగా పనుల నత్తనడక

2017లో మధిర మండలంలోని ఇల్లూరు గ్రామం వద్ద వైరా నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 15.50 కోట్లు మంజూరు చేశారు. కానీ, ఎనిమిదేళ్లుగా ఈ పనులు పూర్తి కావటం లేదు. వంతెన నిర్మాణం పూర్తయితే అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యేవి. అయితే అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల నామమాత్రపు పనులు వంతెన నిర్మాణాన్ని కేవలం టెండర్లకే పరిమితం చేశాయి. ప్రతి వర్షాకాలంలో మధిర పరిసర గ్రామాల ప్రజలు నదిని దాటి ప్రయాణించాల్సిన దుస్థితి ఎదుర్కొంటున్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వీడకపోతే ఈ వంతెన మరో పదేళ్లు కూడా పూర్తికావచ్చు.

### పోలీస్ స్టేషన్ భవనం - శంకుస్థాపనలోనే మిగిలిన నిర్మాణం

మధిర పట్టణంలో పోలీస్ శాఖ కోసం ప్రత్యేకంగా కొత్త భవనం నిర్మించాలని 2017లో ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసింది. అప్పటి ప్రజా ప్రతినిధులు ఘనంగా శంకుస్థాపన చేశారు. కానీ, నేటికీ అది శంకుస్థాపన శిలాఫలకంగా మాత్రమే మిగిలిపోయింది. మధిరలో పోలీస్ సిబ్బంది తాత్కాలిక భవనంలో ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది కోసం తగిన సదుపాయాలు లేకపోవడంతో కేసుల విచారణ, ప్రజలకు అందాల్సిన సేవల్లో తీవ్ర అంతరాయంగా మారింది. ఇది ప్రజలకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. కొత్త భవనం కోసం నిధులు మంజూరైనప్పటికీ, ఎందుకు పనులు పూర్తికాలేదు? ఎక్కడ అవినీతి జరిగింది? ఎందుకు అధికారుల నిర్లక్ష్యం పెరిగింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ఎత్తిపోతల పథకానికి ఊసే లేదు - రైతుల నిరాశ

2018లో మహాదేవపురంలో ప్రభుత్వం కొత్త ఎత్తిపోతల పథకానికి రూ. 50 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. ఈ పథకం పూర్తయి ఉంటే, స్థానిక రైతులకు సాగునీరు అందేది. వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమంగా ఉండేది. కానీ, నిధుల విడుదల ఆలస్యం కావడంతో ఈ ప్రాజెక్టు నేటికీ పూర్తికాలేదు. మొదటిదశ పనులు కూడా పూర్తికాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అధికారుల అనాసక్తి, నిధుల విడుదలలో జాప్యం కారణంగా పనులు ఆగిపోయాయి. సాగునీటి కోసం కృషి చేసే రైతులు పథకానికి సంబంధించిన పనులు ఎప్పుడు పునఃప్రారంభమవుతాయో అని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పనులు పునఃప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వ భవనాలు వాడకంలేక శిథిలావస్థ

ప్రభుత్వం అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, మహిళా శక్తి భవనాలు నిర్మించింది. లక్షలాది రూపాయలతో కొత్త భవనాలను నిర్మించినా, వాటిని ప్రారంభించకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోంది. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో 10 ఏళ్ల క్రితం నిర్మించిన సబ్-సెంటర్ నేటికీ ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2013లో మధిరలో రూ. 25 లక్షలతో నిర్మించిన స్త్రీ శక్తి భవనం కూడా వాడకంలేక పాడుబడిపోయింది.

### అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న అభివృద్ధి ఇప్పుడు నిద్రలేచేనా? నిధులు మంజూరయ్యాయి, పనులు మొదలయ్యాయి, కానీ అవి పూర్తికాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పనులను పూర్తి చేయించాలన్నది స్థానికుల డిమాండ్. అభివృద్ధి అనేది కేవలం శిలాఫలకాలకే పరిమితమైపోకూడదు. నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రజలకు అందుబాటులోకి రావాలని, కొత్త పనులు త్వరగా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతినిధులు మారినా అభివృద్ధి పనులు మాత్రం పూర్తికాలేదు. ఇది ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. ఇప్పటికైనా మధిర అభివృద్ధిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? లేక ఇది కూడా ఎన్నికల హామీలకే పరిమితమవుతుందా? సమాధానం త్వరలోనే తెలుస్తుంది.



05
FOLLOW: @ANNTELUGU
17-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ప్రమాదంలో మరో ప్రాణం

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలతో 8వ తరగతి బాలికకు తీవ్ర గాయాలు

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 16, మహా:** అశ్వారావుపేట మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేత విజయ్, లక్ష్మీ దంపతుల కుమార్తె కేత లాస్య (8వ తరగతి విద్యార్థిని) ఇంటి డాబాపై బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు 33 కేవీ విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాలపాలైంది. విద్యుత్ షాక్‌కు గురైన బాలికను కుటుంబసభ్యులు వెంటనే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి మీద ఉన్న ప్రమాదకరమైన విద్యుత్ లైన్ తొలగించమని విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు మార్లు విన్నవించుకున్నా స్పందన లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని వాపోయారు.



### గ్రామ ప్రజల డిమాండ్

గ్రామస్తులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదకరంగా వేలాడుతున్న తీగలను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రమాదాలను నివారించాలి

విద్యుత్ శాఖ ప్రజల భద్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో ప్రమాదకరమైన లైన్లను గుర్తించి సకాలంలో చర్యలు తీసుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుతున్నారు.





# కట్టమైసమ్మ అమ్మవారి జాతర

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహా అన్నదానం

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 16, మహా:** అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన కట్టమైసమ్మ అమ్మవారి జాతర ఆఖరి రోజు సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభమైంది. వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పుతాయని, సమాజాన్ని ఐక్యంగా ఉంచే శక్తిగా పనిచేస్తాయని అన్నారు. భక్తుల మధ్య ఆనందంగా పాల్గొని



వారికి సేవ చేయడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నారాయణపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థులకు వితరణ అభినందనీయం

**చర్ల, ఫిబ్రవరి 16,మహా :** చర్ల వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు  మండలంలోని కేశవాపురం గ్రామస్తులు తుర్రం ఆదినారాయణ 50 కేజీల బియ్యం, కూరగాయలు, అరటిపండ్లు, స్వీట్స్ అందచేసారు. తన సోదరుడు, శ్రీరామ విద్యానిలయం పూర్వ విద్యార్థి తుర్రం శేషుబాబు వివాహం సందర్భంగా వితరణగా అందచేసారు. ఆదివారం విద్యార్థి నిలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్  ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబుకు వితరణలను అందచేసారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ సంస్థకు చెందిన బాగ్యనగర్ పూర్వ విద్యార్థులు తమ రుణం తీర్చుకునేందుకు వితరణ అందచేయడం అబినందనీయమన్నారు.  గిరిజన విద్యార్థుల అభ్యున్నతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పూర్వ విద్యార్థుల వితరణ పట్ల విద్యార్థి నిలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మల్లెల అభిలాష్, సోడి రాంబాబు, వగ్గిల రాజ్ కుమార్, మోసం రాంబాబు, ఉయిక సంపత్ కుమార్, బందం నవీన్, కృష్ణ సాగర్, వంక పూర్ణచందు, తుర్రం శేషు, శివుడు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్కలు

**చర్ల, ఫిబ్రవరి 16,మహా:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు ఆదివారం చర్ల మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు.  కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు విస్సా నాగభూషణం  మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో  22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . వెంటనే రీ సర్వే చేసి మున్నూరు కాపు కులస్తులకు న్యాయం చేయాలని కోరారు.సమావేశంలో సంఘం నాయకులు పటేల్ వెంకటేశ్వరావు, గాలి గోపి, బిట్రగుంట క్రాంతికుమార్, కర్నాటి నాగేశ్వరరావు, పంజా రాజు ,చింతం శ్రీకాంత్, తాండవ రాయుడు, ముత్యాల వెంకటస్వామి ,నాగరాజు, రాట్నాల శ్రీరామ్మూర్తి, కొట్రా సంతోష్ ,గూడపాటి రంజిత్, కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఫిబ్రవరి 16,మహా:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో  వివాహ కార్యక్రమానికి హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. వారికి నూతన పట్టు వస్త్రాలను అందించారు. అలాగే కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామానికి చెందిన ఓ నవజంట వివాహ కార్యక్రమం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్ కల్యాణ మండపంలో జరగ్గా ఈ పెళ్ళి వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నవదంపతులు ఆశీర్వాదించారు. వారికి నూతన పట్టు వస్త్రాలను అందించారు. స్థానికుల సమస్యలను విన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, మంకెన వాసు, పెండ్ర అంజయ్య, జూకూరి గోపాలరావు, మాదాసు ఉపేందర్, సుధాకర్ రెడ్డి, మారోజు భీష్మాచారి, రామసహాయం వెంకట్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, చాట్ల పరుశురాం, భారీ వీరభద్రం, పవన్ రెడ్డి, వినయ్, యడవల్లి ముత్తయ్య పాల్గొన్నారు.

## మిర్చికి పాతికవేల ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**మధిర, ఫిబ్రవరి 16, మహా:** సరైన మద్దతు ధర లేక నష్టాలు ఓబుల కోరుకుపోతున్న మిర్చి రైతులకు మద్దతు ధర పాతికవేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంద సైదులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సీజన్లలో మిర్చి సాగు చేసి కనీస ధర లభించక, వైరస్ ప్రభావం చేత తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని రైతుల జీవితాలను వ్యాపారస్తుల లాభాలకు వేటకు వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆయన అన్నారు. మిర్చి రైతులకు మద్దతుగా ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర రైతులకు అందే విధానం పూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లోనే జరగాలని ఈ సమస్యపై మిర్చి రైతులతో ఖమ్మం మిర్చి మార్కెట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మందడపు ఉపేంద్ర కాలసాని కృష్ణ షేక్ ఉద్దండి సాహెబ్ కొంగర రంగా బట్ట సైదులు సంపసాల గోపాలరావు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**వైరా - మహా:** సేవలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వైరా శాంతినగర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ గుడి వద్ద తండావాసుల ఆహ్వానము మేరకు భూక్యా వీరభద్రం హాజరై సేవలాల్ మహారాజ్ చిత్రపటం కు పూలమాలలు వేశారు. తండావాసులు అయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని భూక్యా వీరభద్రం కోరారు. వైరా కేంద్రంగా సేవాలాల్ మహారాజ్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ ప్రజా సంఘాల నాయకులు కొంగర సుధాకర్ , శాంతినగర్ తండా నాయకులు వాంకుడోత్ భీక్యా నాయక్, బానోత్ వెంకటి ధీరావత్ వెంకట్, భానోత్ రాము నాయక్, తేజావత్ రాము, తేజవత్ సైదులు ధరావత్ రాంబాబు భూక్యా రమేష్ భానోత్ పీర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సోలార్ వెలుగుల సర్వే



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 మహా:** ఉచిత విద్యుత్ ను అందించేందుకు నిర్వహిస్తున్న సోలార్ సర్వే శర వేగంగా కొనసాగుతుంది. మండలం లోని చెరువుమాధారం గ్రామంలో ను సోలార్ మోడల్ విలేజ్ ను ఎంపిక చేశారు. జిల్లా విద్యుత్ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో సర్వే చేపట్టారు. ఆదివారం సర్వే ను నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కె.రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... సోలార్ విద్యుత్ వెలుగులను ఉచితంగా అందించేందుకు గ్రామాన్ని మోడల్ గా ఎంపిక చేశారని తెలిపారు. ప్రతీ ఇంటి సోలార్ పలకలు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతులు వెల్లువ

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. మండలం లోని అనాసాగారం గ్రామంలో శ్రీనివాసరావు కుమారుడు అన్నప్రసన్న వేడుకలో పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమం కు హజరైన వారిని ఆప్యాయంగా పలకరించారు. వృద్ధుల వద్దకు వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలని పలువురు కు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైయిన్స్, ప్రహరీ గోడ ను మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, "బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, వేగినాటి లక్ష్మినర్సయ్య, యర్రబోయిన నర్సయ్య, ఇస్లావత్ బాలాజీ, భూక్య సీతా నాయక్, ఉండమోదుగుల శ్రీనివాస్, సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరీక్షణ ఎంతకాలం

## మీ-సేవా కేంద్రాల వద్ద భారీ రద్దీ

- ఎన్నికల కారణంగా రేషన్ కార్డుల జారీకి జాప్యం
- ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విధానాలు
- కొత్త రేషన్ కార్డులపై స్పష్టత కోసం ప్రజల నిరీక్షణ



**ఖమ్మం - మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు రేషన్ కార్డుల కోసం ఎంతగానో నిరీక్షిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, మీ-సేవా కేంద్రాల వద్ద ప్రజలు భారీగా బారులు తీరుతున్నారు. ప్రస్తుతం ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది ఎన్నికల కారణంగా రేషన్ కార్డుల జారీకి ఏర్పడిన జాప్యం.

### రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జాప్యం

ప్రభుత్వం ప్రకటించిన కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి సమయం ఇంకా అవసరం ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాదిన్నర కాలం నుండి రేషన్ కార్డులు పొందడానికి ప్రజలు పలు సార్లు దరఖాస్తు చేసినప్పటికీ, ఇంకా కార్డులు అందలేదు. ప్రభుత్వం ప్రజల ఆందోళనను నివారించడానికి వాగ్దానాలు చేస్తోంది కానీ, రేషన్ కార్డులు ఎప్పుడు జారీ చేస్తారనే విషయంపై స్పష్టత లేదు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రావడంతో, రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది.

### మీ-సేవా కేంద్రాల వద్ద భారీ రద్దీ

రేషన్ కార్డుల కోసం ప్రజలు పెద్ద ఎత్తున మీ-సేవా కేంద్రాలకు చేరుకుని దరఖాస్తు చేస్తున్నారు. మీ-సేవా కేంద్రాలు నిరంతర ప్రక్రియ కింద దరఖాస్తులను స్వీకరిస్తున్నాయి.దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు త్వరలోనే జారీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ, ఇప్పటికీ ఏ స్పష్టత లేదు.

### కొత్త రేషన్ కార్డులపై స్పష్టత లేకుండాపోవడం ప్రజలలో నిరాశ

### ఎన్నికల కారణంగా రేషన్ కార్డుల జారీ నిలిపివేత

ఎన్నికల కారణంగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమవనుందని సమాచారం.

### ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విధానాలు

ప్రస్తుత పరిస్థితుల్లో, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర ప్రక్రియ అని. మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 1,20,000 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ఇప్పట్లో నూతన రేషన్ కార్డులు లేనట్లేనని సమాచారం అందుతోంది. ప్రజలు, రేషన్ కార్డులు పొందడానికి పలు సార్లు దరఖాస్తు చేసినప్పటికీ, ఎటువంటి ఫలితాలు లేకపోవడంతో వారు నిరాశగా ఉన్నారు. ప్రస్తుతం ప్రజలు, కొత్త రేషన్ కార్డులపై స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం వాగ్దానాలను నిజం చేసి, ప్రజల యొక్క ఆందోళనను నివారించడం అవసరం. కొత్త రేషన్ కార్డులు జారీ కాకపోవడంతో ప్రజలు తక్కువ ఆదాయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ పరిస్థితిని త్వరగా పరిష్కరించి, రేషన్ కార్డులను జారీ చేయడం ద్వారా ప్రజలకు ఆర్థిక భారం నుండి విముక్తి కల్పించాలి.



# నేడు ఈటల రాజేందర్ ఖమ్మం పర్యటన

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయుల సదస్సు

## టీచర్ల సమస్యలపై చర్చ ■ భాజపా శ్రేణుల్లో ఉత్సాహం

**ఖమ్మం - మహా:** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఈటల రాజేందర్ నేడు ( ఫిబ్రవరి 17), సాయంత్రం 7 గంటలకు ఖమ్మం నగరానికి రానున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో హెూటల్ శ్రీ శ్రీ వేదికగా ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈటల రాజేందర్ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత పెరగడం విశేషం. ఉపాధ్యాయ సంఘాల మద్దతును ఆకర్షించేందుకు బీజేపీ ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విద్యా వ్యవస్థ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో భాజపా తీసుకుంటున్న నూతన వ్యూహాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్ల పాత్ర వంటి అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు.

### భాజపా వ్యూహం -ఉపాధ్యాయ ఓటర్లపై ప్రత్యేక దృష్టి

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఉపాధ్యాయ సంఘాల మద్దతు కీలకం. అందుకే బీజేపీ ఉపాధ్యాయుల సమస్యలను నేరుగా చర్చించి, భాజపా అభ్యర్థికి మద్దతుగా ప్రచారం ముమ్మరం చేస్తోంది. "ఉపాధ్యాయుల హక్కులు, వారి వృత్తి భద్రత, ప్రభుత్వ విధానాలపై సమగ్ర చర్చ జరిగే వేదికగా ఈ సమావేశాన్ని రూపొందించాం" అని భాజపా నేతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ టీచర్ యూనియన్ల ప్రతినిధులు, భాజపా నాయకులు, విద్యా రంగ నిపుణులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యులు పాల్గొననున్నారు. భాజపా అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉపాధ్యాయులను కలుపుకుని ముందుకు వెళ్లేందుకు ఈటల కార్యాచరణను స్పష్టంగా తెలియజేయనున్నారు.

### ఖమ్మం నుంచి వరంగల్ ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార వేగం

ఈటల రాజేందర్ ఖమ్మం నుంచి బయలుదేరి వరంగల్ చేరుకుంటారు. అక్కడ కూడా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేలా సమావేశాలు నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భాజపా బలాన్ని పెంచేందుకు నాయకులు ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు సమాచారం. ఈటల రాజేందర్ పర్యటన ఖమ్మంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. భాజపా శ్రేణులు, ఉపాధ్యాయ సంఘాలు పెద్ద సంఖ్యలో సమావేశంలో పాల్గొననుండటం విశేషం. ఈటల ప్రసంగం టీచర్ల మద్దతును బీజేపీ వైపు తిప్పేందుకు ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి.

## చేగొమ్మలో వైద్యశిబిరంకు అనూహ్య స్పందన



**కూసుమంచి, ఫిబ్రవరి 16, మహా:** కూసుమంచి మండలం, చేగొమ్మ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో అదే గ్రామానికి చెందిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బొల్లికొండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం, శ్రీనివాస హాస్పిటల్, శ్రీదేవి నర్సింగ్ హెూమ్, ఖమ్మంలోని శరత్ మాక్స్ కేర్ కంటి ఆసుపత్రితో కలిసి మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 450 మంది ప్రజలకు వివిధ స్పెషాలిటీ ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించారు. 250 మంది సభ్యులకు డయాబెటిస్ పరీక్షలు నిర్వహించగా, 10 మంది కొత్త సభ్యులకు ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్ష, ఈసీజీ పరీక్ష దృష్టి పరీక్షలు నిర్వహించారు.

## త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదే



**కూసుమంచి , ఫిబ్రవరి 16, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) లాల్ సింగ్ తండా గ్రామ శాఖ మహాసభ శనివారం రాత్రి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి భూక్య శ్రీకాంత్ అధ్యక్షతన సంగబత్తుల వెంకటరెడ్డి ప్రాంగణంలో జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర పార్టీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా హాజరయ్యారు. మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు దారావత్ మల్సూర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ.. భూమి సూర్యుడు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని, సమా సమాజ స్థాపన కోసం తమ జీవితాలను కమ్యూనిస్టులు త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు గుండెపొంగు మల్లేష్, జిల్లా నాయకులు రామ్మూర్తి, మండల కార్యదర్శి భూక్య నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు పాండు రంగా చారి, తేలు పిచ్చయ్య, మట్టే లింగయ్య, కోరుట్ల సత్యం, భూక్యా పిక్లా, చెరుకుపల్లి ఉపెంధర్, జిల్లా నాగయ్య, గూగులోత్ రవీందర్, భూక్యా లాలు, భూక్య సురేష్, భూక్య రమేష్, భూక్యా పీరియా, భూక్య నరసింహ, ధరావత్ శంకర్, ధరావత్ నాగేశ్వరావు, భూక్య వీరన్న, భూక్య మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశ్వీరదించిన ఐజేయు నాయకులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 మహా:** మండలం లోని పెరికసింగారం గ్రామంకు చెందిన పరతబోయిన రమేష్-కళ్యాణి నూతన వధువ రులను ఐజేయూ నాయకులు ఆశ్వీరదించారు. ఐజేయూ జిల్లా నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, గంజికుంట్ల వెంకన్న, అరుణకుమార్, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, బీఆర్ఎస్ నాయకులు తెల్లగొర్ల లింగస్వామి, ఎలక్ట్రికల్ అసోసియేషన్ నాయకులు ఖాసింసాహెబ్, కుటుంబ సభ్యులు కుర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**ముదిగొండ ఫిబ్రవరి 16 మహా :** మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామానికి చెందిన చాగంటి రంగయ్య అనే రైతు రెండు ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేయగా పంట చేతికొచ్చే సమయంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మొక్కజొన్న పంటను ధ్వంసం చేశారని రంగయ్య లబోదిబోమ%శీ%టున్నారు.ఆదివారం ఉదయం సాగు చేసిన మొక్కజొన్న పంట దగ్గరికి వెళ్లి చూడగా ధ్వంసమై కిందికి వాలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి సాగుచేసిన రూ1.50 లక్షలు విలువ చేసే పంటను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో దిక్కుతోచని స్థితిలో రంగయ్య కొట్టుమిట్టాడుతున్నారు.ప్రభుత్వము ఆదుకోవాలని రంగయ్య వేడుకుంటున్నారు.

## మొదటి తరం మావోయిస్టులు అజ్ఞాతం వీడండి



**మహా భద్రాచలం:** అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మేధావులు మొదటి తరం మావోలను అజ్ఞాతం వీడాల్సిందిగా జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి కోరేరు.అజ్ఞాతంలో ఉండి పోరాటం చేయలేక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉండే దానికంటే, అజ్ఞాతం వీడి ప్రభుత్వం అందజేస్తున్న చేయూత పథకాన్ని అందుకొని, ఆరోగ్య సమస్యల్ని మెరుగుపరచుకొని, ప్రజా సమస్యల కోసం అజ్ఞాతం నుండే కాకుండా, ప్రజల్లో, ప్రజలతో ఉండి ప్రభుత్వంతో రాజకీయపరమైన యుద్ధం చేయడానికి ఆస్కారం ఉందని తెలియజేశారు. కోడి మంజులక్క, తారక్క లాంటి అగ్ర నాయకులు కూడా ఆరోగ్య పరిస్థితి బాలేక, పార్టీతో చర్చించి జనజీవన స్రవంతిలో కలిసారని పేర్కొన్నారు.

FOLLOW: @ANNTELUGU
17-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# భద్రాద్రిలో శ్రీ అష్ట లక్ష్మి యాగం



**మహా, భద్రాచలం:** భద్రాచలం పుణ్యక్షేత్రంలో 23 వ శ్రీ అష్ట లక్ష్మి యాగం నిర్వహించనున్నట్లు శ్రీ అష్ట లక్ష్మి పీఠం వ్యవస్థాపకులు పీతాంబరం రఘునాధాచర్య తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్ల సత్రంలో భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు యాగానికి సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు. కూనవారం రోడ్ లో పాత గుండాల జాతీయ రహదారి పక్కన మార్చి 12 నుండి 30 వ తేదీ వరకూ ఈ యాగం జరుగుతుందని, లోక కళ్యాణం కోసం చేసే ఈ యాగంలో అందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

## వడ్డూరి సీతమ్మకి నివాళ్లు అర్పించిన నాయకులు



**కారేపల్లి, మహా:** సీపీఐ(ఎం) నాయకులు వడ్డూరి వీరబాబు మాతృమూర్తి తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వడ్డూరి సీతమ్మ సంస్మరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర హాజరై సీతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీతమ్మ మృతి సిపిఐ(ఎం) కు తీరని లోటు అని అన్నారు. వడ్డూరి సీతమ్మకు నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు పోతర్ల నాగేశ్వరరావు, రేపాకుల వీరభద్రం, మాణిక్యారం మాజీ సర్పంచ్ భూక్య రంగారావు, బత్తుల బాబు, సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, వల్లపు మల్లయ్య, పోలేపల్లి రవి, అనుసూరి శ్రీనివాసరావు, డేగటి రాజు, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకటేశ్వర్లు, నానబాల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## కార్మిక చట్టాలు రక్షణ కోసం పోరాడుదాం



**కారేపల్లి, మహా:** పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ సర్కార్ కాలరాస్తుందని హక్కులను కాపాడుకోవడానికి పోరాటమే మార్గమని టీయుసీఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారి. ఆదివారం కారేపల్లి టియుసిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా మహాసభ ధారావత్ సక్రు అధ్యక్షతన జరిగింది. ఆ సభలో రామయ్య మాట్లాడుతూ సంఘటిత ఆ సంఘటిత కార్మిక వర్గం కార్మిక చట్టాల రక్షణ కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని, మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారి కోరారు. గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, భవన నిర్మాణ, ఆటో రంగాల కార్మికులకు పనికి భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టియుసఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు పెరబోయిన వెంకన్న, ఖైరుద్దీన్, జోగా నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గుగులోతు తేజ, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వీ రాకేష్, నూకల రమేష్, గద్దల రమేష్, భద్రి నాయక్, దేవా, బండారు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడి మృతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం భీక్యాతండాకు చెందిన వాంకుడొత్ అఖిల్(22)ఆనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్ లో మృతి చెందారు. అఖిల్ తండ్రి వాంకుడోత్ హచ్చు భూపాల్ పల్లి లో సింగరేణి ఉద్యోగి. వాంకుడొత్ అఖిల్ ఎంబీబీఎస్ రెండోవ సంవత్సరం గోదావరిఖనిలో చదువుతున్నాడు. అఖిల్ కు జ్వరం వచ్చి ప్లేట్లెట్ కౌంట్ తగ్గింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న సందర్శించి నివాళులర్పించారు.

# భజన బృందాల అఖండ సమ్మేళనం

## ఖమ్మంలో భక్తి మహోత్సవం

- భజన ద్వారా సనాతన ధర్మ ప్రచారం
- ప్రతి గ్రామంలో భజన గళం
- భవిష్యత్తు కార్యాచరణ స్పష్టత
- విశ్వహిందూ పరిషత్ సంకల్పం



**ఖమ్మం అర్బన్ %-% మహా:** సనాతన ధర్మ ప్రచారం, భక్తి మార్గ విస్తరణ లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఆదివారం విస్తృత స్థాయిలో భజన సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన భజన బృందాలను ఒకే వేదికపై సమకూర్చి, హిందూ ధర్మ పరిరక్షణలో వారి పాత్రను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రోటరీ నగర్, ఖమ్మం వేదికగా జరిగిన ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని భజనలతో భక్తిమయ వాతావరణాన్ని సృష్టించారు. సనాతన ధర్మానికి భజనలు ఒక ప్రధాన మాధ్యమంగా ఉంటాయనీ, భక్తి మార్గంలో భజన బృందాలు ఎంతో విశేషమైన పాత్ర పోషిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు. భక్తి ప్రపత్తితో చేసే భజన సమూహాలు హిందూ సమాజాన్ని దైవ చింతన వైపు మళ్లించడంలో కీలకమైన భూమిక వహిస్తున్నాయి. హిందూ ధర్మ ప్రచారం, భక్తి సాధనలో భాగంగా భజన చేయడమే కాకుండా, నామస్మరణలోని అంతరార్థాన్ని అవగతం చేసుకుని భక్తి భావంతో చేయడం ద్వారా ఆధ్యాత్మిక శక్తిని పెంచుకోవచ్చు అని పండితులు వివరించారు.

### భజన సమాజానికి విశ్వహిందూ పరిషత్ శక్తివంతమైన వేదిక

హిందూ ధర్మ ప్రచారంలో విశ్వహిందూ పరిషత్ ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తోంది. భజన సమాజాన్ని మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు, భక్తులకు సనాతన ధర్మం, పూజా విధానం, నామస్మరణ యొక్క ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి తెలియజేయడం అత్యవసరమని ఈ కార్యక్రమంలో నినదించారు. భజన చేయడంలో సంగీతతత్వం మాత్రమే కాక, నామస్మరణలో దాగున్న భక్తి శక్తి, ధర్మ పరిరక్షణలోని దౌత్యం, సనాతన సంప్రదాయాల పరిరక్షణ కోసం భజన బృందాల అవసరం ఎంతగానో ఉందని హిందూ ధర్మ ప్రచారకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులు, ఇస్కాన్ భక్తులు, హిందూ ధర్మ ప్రచారకులు, రాష్ట్ర సత్సంగ్ అధ్యక్షులు పండరినాథ్, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణ, జిల్లా సంఘటనా కార్యదర్శి చలమల వేంకటేశ్వర్లు, కోశాధికారి పసుమర్తి రవి, ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు కనగంటి నాగమణి, కట్టా వైదేహి, కృష్ణప్రియ, నగర కమిటీ సభ్యులు శ్రీనివాసు, రాణి, రాజు, రవి, రాము, లక్ష్మీనారాయణ, భానుమతి, శశాంక్, తిరుమల తిరుపతి ధర్మ ప్రచారకులు వేంకట రాణా ప్రతాప్, వనం తేజశ్రీ తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు.

### భవిష్యత్ కార్యాచరణ - ప్రతి గ్రామంలో భజన కార్యక్రమాల విస్తరణ

ఈ కార్యక్రమంలో భవిష్యత్ కార్యాచరణగా, జిల్లాలోని ప్రతి భజన బృందాన్ని ధార్మికంగా బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో భజన కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు. భజన బృందాలకు సమన్వయ బాధ్యతలను అప్పగించి, హిందూ ధర్మ ప్రచారం కోసం మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, భజన బృందాల సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, "భజన అనేది హిందూ సంప్రదాయ సంస్కృతికి ప్రాణం. భక్తి మార్గంలో భజన ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పొందే అవకాశం లభిస్తోంది" అని హర్షం వ్యక్తం చేశారు. భజన

### భజన బృందాల సమ్మేళనం - భక్తి మార్గ విస్తరణకు అద్భుత వేదిక

ఈ మహా సమ్మేళనం ద్వారా భజన బృందాలకు మరింత శక్తిని, ధార్మికతను, భక్తి చైతన్యాన్ని అందించాలనే లక్ష్యంతో విశ్వహిందూ పరిషత్ ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో, ప్రతి దేవాలయంలో భజన కార్యక్రమాలను విస్తరించడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు. భజన ద్వారా భక్తి వికాసం మాత్రమే కాక, సమాజంలో మానసిక ప్రశాంతత, సనాతన ధర్మ పరిరక్షణ, భక్తి మార్గంలో ప్రజల ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే దిశగా భజన సమూహాలు ఎంతో కీలకమైన పాత్ర పోషించాలి అని పండితులు వివరించారు. భజన బృందాలను ప్రోత్సహించేందుకు విశ్వహిందూ పరిషత్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.



ద్వారా ఆధ్యాత్మిక శక్తిని పెంచుకోవడమే కాక, హిందూ ధర్మ పరిరక్షణలో కీలకమైన మార్గంగా దీనిని విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్వహిందూ పరిషత్ నేతలు అన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# క్రీడాస్ఫూర్తితో సాగండి

**17వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించిన తుమ్మల యుగంధర్**

**క్రీడాకారులకు ఉత్తేజాన్నివ్వాలని ఆకాంక్షించిన యువ నాయకుడు తుమ్మల యుగంధర్**

**ఖమ్మం అర్బన్ , ఫిబ్రవరి:** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగుతూ, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రికెట్ క్రీడలో రాణించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం 17వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్, మతీన్, సాయి నిరంజన్, ఫరీద్ ఖాద్రి తుమ్మల యుగంధర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. క్రీడా అభివృద్ధికి నా మద్దతు – తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, "క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని" ఆకాంక్షించారు. "క్రీడా పోటీలలో గెలుపు, ఓటములు సహజం. క్రీడాస్ఫూర్తితో ఆడి తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవాలి" అన్నారు. "గ్రామీణ స్థాయి నుంచి క్రికెట్‌లో రాణించేందుకు ఈ టోర్నమెంట్ గొప్ప వేదిక" అని తెలిపారు. "ఖమ్మంకు పేరు తీసుకురావడానికి క్రీడాకారులు ప్రయత్నించాలి" అని సూచించారు. ఈ టోర్నమెంట్ తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు మహమ్మద్ మతీన్, సాయి నిరంజన్, ఫరీద్ ఖాద్రి, మహమ్మద్ అశ్రీఫ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. "స్కూల్ స్థాయిలోనూ ఇలాంటి పోటీలు నిర్వహించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు నాగేశ్వరరావు, మారుతి శ్రీను, ఇమ్రాన్, సిద్దు, కుక్కల మహేష్ తదితరులు టోర్నమెంట్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

### క్రీడాకారుల ఉత్సాహం - టోర్నమెంట్‌కు ఘన ఆరంభం

ఈ కార్యక్రమంలో టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారుల పరిచయం అనంతరం టాస్ వేయించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. తొలి మ్యాచ్‌లో కొత్తగూడెం అర్బన్ ఖమ్మం అర్బన్ టీములు పోటీపడగా, టాస్ గెలిచిన ఖమ్మం అర్బన్ బ్యాటింగ్ చేసింది. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 17 మండల స్థాయి గ్రామీణ క్రికెటర్లు పాల్గొన్నారు. కల్లూరు ప్రాంతంలోనూ అదే రోజు ప్రారంభమయింది.

## సిపిఎం కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**బోనకల్,ఫిబ్రవరి16,మహా:** మండల పరిధిలో రావినూతల గ్రామ సిపిఎం సానుభూతిపరుడు లావూరి బాబుల కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం గ్రామ కార్యదర్శి గుగులోత్ పంతు సిపిఎం రెండో శాఖ కార్యదర్శి డాక్టర్ గోపిలు పాల్గొని నివాళులర్పించారు.అనంతరం దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ బాబలా స్ఫూర్తితో మరింత ఉద్యమాలు నిర్వహిస్తామని వారి ఆశయాన్ని ముందుకు సాగిస్తామని ఆయన పిలుపునిచ్చారు.సిపిఎం గ్రామ నాయకులు మరీదు నారాయణ రావూరి చిన్న పటాన్ అఫ్జల్ ఒకటోవ వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం మండల్ కార్యదర్శి అజ్మీర గోపి,సిపిఎం నాయకులు ఎసుపోగు బాబు,డివైఎఫ్ఐ మండల నాయకులు మరీదు వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీపీ నాయక్

**బోనకల్, ఫిబ్రవరి16, మహా:** చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ పరామర్శించారు.ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన గంగుల నర్సమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ తన చిన్ననాటి స్నేహితురాలు గంగుల రాధా, వారి మాతృమూర్తి,కుటుంబ సభ్యులతో



ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఇలాంటి సమయంలో మనోధైర్యంతో ఉండాలని,వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితమైన కాంగ్రెస్ పాలన

**క్రీడల్లో ప్రతిభ చూపే యువతకు మేము అండగా ఉంటాం**

**ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన**



**ఖమ్మం - మహా:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్థుల ఆదరణతో, పార్టీ నేతల సంబురాలతో, ఆత్మీయ స్వాగతంతో ఆయన పర్యటన అద్భుతంగా సాగింది. ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎంపీపీ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజాసేవకు అంకితమైన నాయకుడి సేవలను స్మరించుకోవడం గర్వించదగిన విషయమని అన్నారు.

### వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న భట్టి విక్రమార్క

మట్ట జనార్దన్ రెడ్డి – రమాదేవి దంపతుల కుమారుడు గోపీనాథ్ రెడ్డి – చందన వివాహ రిసెప్షన్‌కు డిప్యూటీ సీఎం హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో మమేకమై, శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమ ఫలాలను పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

### క్రీడాకారిణులకు అభినందనలు

బాణాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అండర్-17 క్రికెట్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారిణులు ఎర్ర రచిత, బెండు రేవతి లను డిప్యూటీ సీఎం అభినందించారు. క్రీడల్లో ప్రతిభ చూపే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

### భట్టి విక్రమార్క పరామర్శ

ఇటీవల మృతి చెందిన బాణాపురం మాజీ సర్పంచ్ కుంతయ్య కుటుంబ సభ్యులను భట్టి విక్రమార్క పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కుంతయ్య చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను పట్టించుకునే పార్టీ అని, ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దురా ప్రసాద్, స్థానిక కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు అండగా ఉంటూ, ప్రతి సమస్యను సమర్థంగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.